# సెప్టు నేరియన్

## 1

గిన్నెలు తోమి, కళ్లాపిచల్లి, యిల్లు చిమ్మి వెళ్లాలని గౌరమ్మవచ్చింది. వాకిట్లో నువ్వేసుకున్నముగ్గు చూసింది.

అయ్యోకళ్ళాపి పని పూర్తిచేసిందే? అని ఆశ్చర్య పోయింది. గిన్నెలు తోమేసుకున్నదని నేనే చెప్పాను. ఇల్లు పిల్లలు చిమ్మారన్నాను రెప్పొద్దునొస్తాను బాబూ! చేసుకో వద్దని చెప్పండి మీ ఆలితో అని చెప్పివెళ్లిపోయింది గౌరమ్మా యింటి పెద్ద సెప్టునేరియన్ నిలబడి అన్నాడు ఆలితో తెల్లని అడ్డిగుడ్డా, చొక్కాలేదు తొమ్మిదింటికే యెండతీవ్రమై వుక్క గూడా మొదలెట్టింది ఇంకావై శాఖమే కర్తరీత్యాగం కాలేదు. ఇంకారోహిణికార్తె కెలావుంటెదోయెండ రోహికార్తెకి రోళ్లువగులు తాయని శాస్త్రం.

అలాగే శుక్రవారమనీ పొద్దెకుతున్నాటుదనీ ముగ్గువెసు కున్నాలెండి రేపు అలాగే వెయిట్‌చేస్తాలెండి. అనివంటింంటో దూరింది గృహిణి,

మరునాడు పొద్దున యెనిమిదైంది సెప్టునేరియన్ వచ్చి, యెక్కడో లోపలుంటావు. వినిపించుకోవూ గిన్నెలేయ మంటు న్నది గౌరమ్మ సెపురేడీ, నీళ్లేవీ అని అరిస్తే నేనే అందిచ్చా. ముక్కుపెట్టటమైంది పోవాల, పోవాల అని వేగిరపడుతున్నది. పిల్లగాడుపాలకేడుస్తాడుట అనినస.

గృహిణి యింటిపెద్దను వెంటబెట్టుకెళ్లి, వంచపాళీచివర, కొళాయి కిందికి వున్నచోట వేసిన అంట్లగిన్నెలు చూపింది గౌరమ్మ వచ్చిందక్కడికి.

పిల్లగాడేడుస్తున్నాడు చంకదిగాటం లేదు. అన్నది గిన్నెలు చూస్తూ,

కాసేపు నువ్వు పిల్లవాడినెత్తుకో గిన్నెలుతోము బోర్లించి వెళ్తుంది గౌరమ్మ. అన్నాడు గేస్తు,

నాచేతులు బాగాలేవు వంటచేస్తున్నాను వంకాయలు అరిటికాయలు, ఉల్లిపాయలు తరిగాను, మీరెత్తుకోండి నేను పిల్లగాడికి కొత్త మీకు బాగామాలిమి అయినాడు. అంటూ వినిపించుకోకండా వుడాయించింది గృహిణి.

గౌరమ్మ అందించగా బిడ్డనందుకుని, బుజానేసుకుని చిచ్చికొడుతూ వూగుతూనిలబట్టాడక్కడే గేస్తు.

గిన్నెల పని అయింది సీపురేదీ కానరాలేదు అన్నది గౌరమ్మ

కొండచీపురు తెచ్చి చేతి కందించాడు గృహస్తు

ఇద్దరూ యింట్లోకెళ్లారు ఆటవస్తువులిచ్చి, మంచంమీద కూచో బెట్టాడు బిడ్డనిసెప్టునెరియన్ అన్నీ అడ్డం తీస్తూ, దువ్వట్లు దులిపి వేస్తూ, తలగడాలు దిద్దుతూ, మధ్య మధ్యబ్రూమ్ అడిగితీసుకుని, కిటికీలూ తలుపులు శుభ్రం చేసి మళ్లా ఇచ్చేస్తు యిల్లుక్లీనింగ్ పూర్తి చేయించాడు.

గుడ్డలు రేపుతుకుతాలే బాబూ తొమ్మిదిన్నరకైనాది. ఇంటికాడ కొలాయినీలు వట్టాల. బిడ్డకిజలుబు జర్వం ఆరోసెలే. బాలింతను. యీలున్నప్పుడల్లా వచ్చి అన్ని పన్లు సేసిపెడ తాను అని మీఅలితో చెప్పబాబూ బిడ్డకి యాడాదెల్లాక దినామూ రెండు పూటలా వస్తాను. తీసేయకు మాయింటి యజమాని తాగుడుకే ఆడిసంపాదన సెల్లిపొతుండాది అని వెళ్లిపోయింది గౌరమ్మ పిల్లవాడిని చంకనేసుకు వెళ్లింది.

మళ్లా గృహిణి గబగబా పని చేసేసు కోటంగమనించాడు సెప్పునేరియస్. పద్ధి చెప్పాలని అన్నాడు.

గౌరమ్మా పచ్చిబాలింతట పిల్లవాడికి యాడాది వెళ్లగానే నాగాపెట్టకుండా రెండుపూటలా వచ్చి, అన్ని పనులూ చేసి పెడుతుందిట తీసేయద్దని వేడుకున్నది. అందాకామనం అను కూలంగావుండి, అదిరాలేనినాడు చేసుకుంటూ పుందాము నేను పాయించేస్తాను. బాగాపని చేసుకునే అలవాటా నాక్క రిటై రయాకపొద్దెపోటంలేదు విసుగేస్తున్నది గ్రైండర్ కొన్నా నా పప్పురుబ్బి పెడతాను వంగిచిమ్మకుర్లే కుండాక్లీనింగ్‌మెషీనూ మాపింగ్‌మెషీనూ కొన్నారూ. పిల్లలూ వాడచ్చువాటిని వాషింగ్‌మెషీన్ తెచ్చాను చూశావుగా పిల్లలకి దానిని వాడటం నేర్పాను. నవ్వుతూ గుడ్డలు వాష్‌చేసి, ఆరేసుకున్నారు. అన్నాడు నిలబడి.

వింటున్న గృహిణి సరే నెయ్యిమాడుతున్నది, ముద్దపప్పం కాయకూర తిరగదీయలి. అనికిచెన్ వేపుపోబోయింది గృహిణి

పోవోకు, క్షణం నిలబడి వినలేవు అన్నాడు.

ఆ మెషీన్ల డబ్బు పెడితే అల్లుడొస్తాడేమో.

పిల్లకి డిగ్రీ వచ్చేస్తున్నాది, పెళ్లీడు వచ్చింది.

నీదంతా వెర్రి. అన్ని మెషీన్లూ కలిపి లక్షరూపాయలు కాలేదు. లక్షతో పాట మొదలెడితే, పెళ్ళివారు పిల్లను చూడటానికి వస్తాము దారిబత్తెం పెట్టుకోండి అని నవ్వుతూ చెప్తారు, నీవు పాట బాగా మెచ్చేట్టు పాడితే, వారికి పాటనచ్చితే, చేసుకుంటాము అంటారు, ఇన్నీ పూర్తిచేసినా తర్వాత హెల్ప్‌ఫుల్‌గా వుండాల్సిందే. గౌరమ్మ చూడూ హెల్ప్‌ఫుల్‌గా వుండమని చెప్తున్నది. అని సెప్టునేరియన్ తమాషాగా నవ్వాడు.

— (•) —